క్లుప్తంగా

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

యాదగిరిగుట్ట: ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణ ప్రజలు వర్షం కారణంగా ఇబ్బంది ఉన్న వారు శానీటరి ఇన్స్పెక్టర్ దండుకిరణ్ బాబు సెల్ 9182601092 నంబర్‌ను సంప్రదించాలన్నారు. పారిశుద్ధ్య సమస్యలు ఉంటే బూడిద కుమార్ 7207115009, జహంగీర్ 7286983115కు, వీధీ దీపాల కోసం గడ్డమీది మధు 9550171090, బూడిద రాజేష్ 8977538819 నంబర్లను సంప్రదించాలని కోరారు.

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సురేష్


సురేష్

వలిగొండ : మండలంలోని అరూర్ కు చెందిన వెలిమినేటి సురేష్ ను యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డిలు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నూతనంగా నిర్మించిన బంగారు మైసమ్మ దేవాలయంలో గురువారం విగ్రహ ప్రతిష్ఠాపన వేడకలను వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ యశోద, ఆసుపత్రి సూపరింటెండెంట్ పాండురంగం పాల్గొని పూజలు చేశారు.

రూ.లక్ష ఆర్థికసాయం అందజేయాలి

ఆలేరురూరల్ : అర్హులైన కుల వృత్తిదారులకు రూ. లక్ష ఆర్థికసాయం అందజేయాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్న రాజేష్ అన్నారు. గురువారం ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఇద్రీస్‌అలీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సాయం లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, వడ్డెమాన్ విప్లవ్‌కుమార్, మౌర్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కులు అందజేస్తున్న నాయకులు

వలిగొండ : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన గొల్ల యాదయ్యకు రూ. 36 వేలు, దుంపల పొలయ్యకు రూ.9,500ల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను గురువారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బర్ల నాగార్జున, ఎల్లంకి స్వామి,సలీం, వంగాల శ్రీనివాస్, బొడిగే చందు, మహేష్, కృష్ణ, దానయ్య, మైపాల్,మహేందర్ పాల్గొన్నారు.

గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

చౌటుప్పల్ : దివీస్ పరిశ్రమ సహకారంతో నేలపట్ల గ్రామంలో రూ. 7.70లక్షలతో నిర్మించనున్న గ్రంథాలయ భవనానికి గురువారం సర్పంచ్ చౌట వేణుగోపాల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలతో విజ్ఞానం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తడక పారిజాతమోహన్, ఉప సర్పంచ్ రంగం అంబాలు,లింగేశ్వర్, లలిత, స్వాతి, శ్రీనివాస్, యాదయ్య, కార్యదర్శి బ్రహ్మణి, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్య, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు పాల్గొన్నారు.

పోలీసుల తీరుపై మహిళా ఉపాధ్యాయుల నిరసన

చౌటుప్పల్ : హైదరాబాద్‌లో తమ సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న నల్లగొండ జిల్లాకు చెందిన కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాలకు చెందిన మహిళా ఉపాధ్యాయుల వాహనాన్ని గురువారం మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామ శివారులో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో మహిళా ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. బాటసింగారం డబుల్ బెడ్ రూమ్ పరిశీలనకు కాదని హైదరాబాద్‌లో జరిగే ధర్నాకు వెళ్తున్నట్టు తెలుసుకున్న పోలీసులు ఉపాధ్యాయుల వాహనాన్ని విడిచిపెట్టారు.

ఆంథోళ్ మైసమ్మ ఆలయంలో పూజలు

చౌటుప్పల్ : శాసన మండలి మాజీ విప్ కర్నె ప్రభాకర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ యూత్ నాయకుడు ఉప్పు కృష్ణ ఆధ్వర్యంలో దండుమల్కాపురం గ్రామంలోని ఆంథోల్ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, లింగస్వామి, గణేష్, శ్రీకాంత్, రఘు పాల్గొన్నారు.

కూర్చోడానికి బెంచీల్లేవ్ !

- రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో 194మంది విద్యార్థులు
- బెంచీలు లేక ఇబ్బందులు
- తరగతి గదిలో విద్యార్థులు కింద కూర్చోని చదువుకోవాల్సిన పరిస్థితి
- బెంచీలు ఏర్పాటు చేయాలని వేడుకోలు


తరగతి గదిలో కింద కూర్చోని చదువుకుంటున్న విద్యార్థులు

రాజాపేట : ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు నేలబారు చదువులు తప్పడం లేదు. మండలంలోని రఘునాథపురం ప్రాథమిక పాఠశాలల్లో కూర్చోవడానికి బెంచీలు లేక నేలపైనే కూర్చుంటూ విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అటు ప్రభుత్వం బెంచీలు మంజూరు చేయకపోవడం.. ఇటు దాతలెవరూ ముందుకు రాక పిల్లలకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెబుతున్నా ఆచరణలో కనిపించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. బెంచీలు లేకపోవడంతో నిత్యం విద్యార్థులు వేసుకునే యూనిఫాం, ఇతర దుస్తులు మురికిగా మారుతున్నాయని తొందరగా దుస్తులు రంగు మారిపోయి చిరిగిపోతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

194మంది విద్యార్థులు..

రఘునాథపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెంటపర్తి మాధవరెడ్డి 2013లోనే తన సొంత ఖర్చులతో పాఠశాలలో ఆంగ్లమాధ్యమాన్ని ప్రారంభించారు. ప్రతీ ఏటా గ్రామంలోని విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు ఉపాధ్యాయ బృందం ఎంతో కృషి చేస్తోంది. దీంతో విద్యార్థుల సంఖ్య జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పాఠశాలలో ప్రస్తుతం 1వ తరగతిలో 36, 2వ తరగతిలో 40, 3వ తరగతిలో 40, 4వ తరగతిలో 25, 5వ తరగతిలో 53 విద్యార్థులున్నారు. మొత్తం 194 మంది విద్యార్థులుండగా కూర్చోవడానికి కనీసం బెంచీలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బెంచీలు మంజూరు చేసి విద్యార్థుల కష్టాలు తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నేలపైన కూర్చోని పాఠాలు వింటున్నాం



పాఠశాలలో బెంచీలు లేవు. నేలపైనే కూర్చుని పాఠాలు వింటున్నాం. నిత్యం పాఠశాలకు వేసుకుని వచ్చే యూనిఫాం, దుస్తులు వెంటనే మాసిపోతున్నాయి. నేలపైన కూర్చుని చదువుకోలేక పోతున్నాం. బెంచీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

– ఎర్ర భాను, 4వ తరగతి

బెంచీలు అందజేయాలి



పాఠశాలలో విద్యార్థులు కూర్చోడానికి బెంచీలు లేవు. కింద కూర్చుని పాఠాలు వినడానికి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి మన ఊరు – మనబడి కార్యక్రమంలో భాగంగా ముందుగా బెంచీలు అందజేయాలి

– సూర శ్రీను, ఎస్ఎంసీ చైర్మన్

సౌకర్యాలు కల్పించాలి



ఉపాధ్యాయులంతా అంకితభావంతో విద్యాబోధన చేస్తున్నారు. దీంతో రోజురోజుకు మా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. పాఠశాల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాం.

–పెంటపర్తి మాధవరెడ్డి , ప్రధానోపాధ్యాయుడు

రోటరీ క్లబ్ సేవలు విస్తృతం చేస్తాం


కొండల్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

భువనగిరి : రోటరీ క్లబ్ సేవలు విస్తృతం చేస్తామని పలువురు రోటరీ క్లబ్ సభ్యులు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఫక్కీర్ కొండల్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 3150 డిస్ట్రిక్ గవర్నమెంట్ డాక్టర్ బూసిరెడ్డి హాజరై కొండల్ రెడ్డికి నియామక పత్రాన్ని అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ యంపల్ల బుచ్చిరెడ్డి, గడ్డం జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, నిమ్మయ్య, అనిప్, మల్లేశం, శంకర్‌రెడ్డి, సుమంత్‌రెడ్డి, బుస్సా రమేష్, శెట్టి బాలయ్య యాదవ్, కొండల్‌రెడ్డి, దిడ్డి బాలాజీ, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి


వినతి పత్రం అందజేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

భువనగిరిటౌన్ : రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏఓ నాగలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం రమేష్ బాబు, బాలరాజు, పోతుగంటి రాజయ్య, బాల నర్సయ్య, బాలేశ్వర్, యాదగిరి జగన్మోహన్, నరసయ్య, లక్ష్మీనారాయణ ఉన్నారు.

ఏఈఈగా నియామక పత్రం అందుకున్న దినేష్‌రంజన్

ఆత్మకూరు(ఎం): టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఫలితాల్లో మండలానికి చెందిన చిన్నం దినేష్‌రంజన్ 9వ ర్యాంక్ సాధించి ఏఈఈగా ఎంపికయ్యాడు. గురువారం హైదరాబాద్‌లో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నాడు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

మోత్కూరు : ప్రభుత్వం పంచాయతీ కార్మికులను చర్చలకు పిలిచి వారి సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని కొయ్యలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1989–90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, రాంశెట్టి, పూర్వ విద్యార్థులు కొలను మధుసూదన్, పనుమటి జంగారెడ్డి, మెట్టు రామచంద్రారెడ్డి, పర్వతాల రాజు, బకనగారి జంగయ్య, దామోదర్, శ్రీకాంత్, పద్మ, వాణి, పర్వీన్, బాలమణి, కవిత పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం


రామన్నపేట : ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న మల్లికార్జున్

రామన్నపేట : మండలకేంద్రంలోని హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి స్థానిక వివేకానంద విద్యాసంస్థల కరస్పాండెంట్ తిరుగుడు మల్లికార్జున్ గురువారం రూ .లక్ష విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తమండలి బృందం బైరబోయిన లక్ష్మన్, కాలేరు వీరేశం, జెల్ల వెంకటేశం, జాల శేఖర్‌రెడ్డి, ముస్కు బాబు, బాలరాజు, కూనూరు శ్రీనివాస్, ఆర్.అనంతకుమార్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని అరూర్ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమకూర్చిన రూ. 2 లక్షలు, బద్దం రామకృష్ణా రెడ్డి సమకూర్చిన రూ. 50 వేల విరాళాన్ని గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో తుమ్మల నర్సయ్య, బండారు నర్సింహ రెడ్డి, పసల జ్యోతి విజయానంద్, దానయ్య, చంద్రయ్య, స్వామి, సత్యనారాయణ, మహిపాల్ రెడ్డి, లింగయ్య, మల్లేశం, అంజయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె


మోత్కూరు : సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు


భూదాన్‌పోచంపల్లి : సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు

యాదగిరిగుట్ట రూరల్: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం 15వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామనర్సయ్య, ఎల్లంల సత్యనారాయణ, బాలరాజు, శ్రీనివాస్, నర్సింహ, స్వామిదాసు, నవీన్, స్వప్న పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. సమ్మెలో కార్మికులు చాంద్‌పాష, లింగస్వామి, బాబు, భీమయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. వర్షం కురుస్తున్న లెక్క చేయకుండా కార్మికులు సమ్మెలో పాల్గొని తమ నిరసన తెలిపారు.

అడ్డగూడూరు : తమ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పంచాయతీ కార్మికులు తమ సమ్మెను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అధ్యక్షుడు మల్లయ్య, శివ, సోమన్న, అవిలయ్య,బీరప్ప, సజ్జు, నర్సింహ పాల్గొన్నారు.

గుండాల : గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా కార్మికులు సమ్మెలో పాల్గొని తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శేఖర్, శ్రీనివాస్, రాములు, మహేందర్, సురేష్, పరశురాములు, యాదగిరి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం 15వ రోజుకు చేరుకుంది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు కూరెల్ల కిష్టయ్య, పెండెం సత్యపాల్, నోముల స్వామి, జ్ఞానేశ్వర్, పత్తెపురం సుదాకర్, తాల్లపెల్లి నర్సయ్య, బండారు అయిలయ్య, చెన్నూరి నర్సింహ, లలిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. సమ్మెకు సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం తన మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొట్ట యాదమ్మ, నాయకులు యాదగిరి, లక్ష్మీకాంత్, జయమ్మ, అండమ్మ,బాలమణి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: పంచాయతీ కార్మికులు తలపెట్టిన సమ్మె గురువారం కొనసాగింది. సమ్మెలో పల్లెపాటి లక్ష్మీనర్సయ్య, స్వామిగౌడ్, శ్రీశైలంయాదవ్, క్రిష్ణ, శేఖర్, మల్లేశ్, బాలాజీ, రాజు, ప్రశాంతి, భువనేశ్వరీ, ప్రభాకర్, పోచమ్మ పాల్గొన్నారు.

మోటకొండూర్: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో అంజనేయులు, పరమేష్, రవి, వెంకటేష్, అశోక్, ఇస్తారు, అంజయ్య, అరుణ పాల్గొన్నారు.


యాదగిరిగుట్టరూరల్ : సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు


ఆత్మకూరు(ఎం): వర్షంలో తడుస్తూ సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు


మోటకొండూర్ : కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు


భువనగిరి : అరెస్టయిన బీజేపీ నాయకులు


భూదాన్‌పోచంపల్లి : పోలీస్ స్టేషన్‌లో నినాదాలు చేస్తున్న బీజేపీ నాయకులు


మోత్కూరు : అరెస్టయిన బీజేపీ నాయకులు

భువనగిరి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తలపెట్టిన బాటసింగారం డబుల్‌బెడ్ రూమ్‌ల ఇళ్ల పరిశీలనకు తరలి వెళ్తున్న స్థానిక బీజేపీ నాయకులను గురువారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయినవవారిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, కిషన్ మోర్చా రాష్ట్ర నాయకుడు పడమటి జగన్మోహన్‌రెడ్డి, ఉమా శంకర్‌రావు, కౌన్సిలర్ రత్నపురం బలరాం,విజయ్‌కుమార్, మండలంలోని వల్దాస్ రాజ్ కాళభైరవ తదితరులు ఉన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని బీజేపీ నాయకులను గురువారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ పట్టణ, మండల అధ్యక్షులు బడుగు జహంగీర్, రాఘవేంద్ర, బందెల సుభాష్, సంగు భూపతి, భాస్కర్ ఉన్నారు.

యాదగిరిగుట్ట: కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తలపెట్టిన ×ఛలో బాట సింగారం× కార్యక్రమంలో భాగంగా డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించేందుకు స్థానిక బీజేపీ నాయకులు వెళ్లకుండా గురువారం పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. అరెస్టు అయిన వారిలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, పట్టణ అధ్యక్షుడు భువనగిరి శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శిలు బెలిదే అశోక్, రాయగిరి రాజు, నంగునూరి భాను తదితరులు ఉన్నారు.

చౌటుప్పల్ : రంగారెడ్డి జిల్లా బాటసింగారం గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించేందుకు వెళ్లకండా స్థానిక బీజేపీ నాయకులను గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడిచిపెట్టారు.

రామన్నపేట : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తలపెట్టిన బాటసింగారం శివారులోని డబుల్‌బెడ్ రూం ఇళ్ల పరిశీలనకు వెళ్లకుండా రామన్నపేట పోలీసులు గురువారం పలువురు బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఆ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, కార్యదర్శి గర్దాసు సురేష్, యువమోర్చా మండల అధ్యక్షుడు అక్కెనపల్లి సైదులు, పల్లపు దుర్గయ్య తదితరులు ఉన్నారు.

మోత్కూరు : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి తలపెట్టిన రంగారెడ్డి జిల్లా బాటసింగారంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలనకు వెళ్లకుండా స్థానిక బీజేపీ నాయకులు వెళ్లకుండా గురువారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో రైల్వే బోర్డు మెంబర్ కొణతం నాగార్జున రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బయ్యని రాజు, సజ్జనం మనోహర్, మరాఠి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండాల : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తలపెట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలనకు వెళ్లకుండా స్థానిక బీజేపీ నాయకులకు గురువారం పోలీసులు ముందుస్తు అరెస్టులు చేశారు. అరెస్టయిన వారిలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మరాటి బీరప్ప, మధన్‌రెడ్డి, ఎర్రగొల్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తలపెట్టిన రంగారెడ్డి జిల్లా బాటసింగారం లోని డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల పరిశీలనకు వెళ్తున్న బీజేపీ నాయకులు గురువారం పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ, పట్టణఅధ్యక్షుడు దోర్నాల సత్యం, కొంతం శంకర్, చొక్కారెడ్డి, కృష్ణారెడ్డి, బస్వయ్య, బాలనర్సింహ, బస్వలింగం, రచ్చ సత్యనారాయణ, ఉపేందర్, ఎర్ర లక్ష్మణ్, లింగస్వామి, రమేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తలపెట్టిన బాట సింగారంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిశీలనకు వెళ్లకుండా స్థానిక బీజేపీ నాయకులను గురువారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో బీజేపీ నాయకులు గజరాజు కాశీనాథ్, మజ్జిగ నరేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తలపెట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిశీలనకు వెళ్తున్న బీజేపీ నాయకులను పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ రెడ్డి, నాగేల్లి సుధాకర్, బంధారపు లింగ స్వామి,దంతురు సత్తయ్య, కానతాల అశోక్ రెడ్డి,రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, మైసూర్ల మత్స్యగిరి, మారోజు అనిల్ కుమార్, పోలు నాగయ్య, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : బాటసింగారంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిశీలనకు వెళ్తున్న బీజేపీ నాయకులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కాయితి బాల్‌రెడ్డి, ఎంపీటీసీ దాచపల్లి రాజు, వార్డు సభ్యుడు కోయ మధు, లక్ష్మణ్, మేకల రమేష్ ఉన్నారు.

బొమ్మలరామారం : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తలపెట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిశీలకు స్థానిక బీజేపీ నాయకులను తరలివెళ్లకుండా గురువారం తెల్లవారుజామునే పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు జగ్గర్ల ఆనంద్ గౌడ్, రవి శంకర్, భాస్కర్, డాక్టర్ పాండు, భూపాల్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: బాటసింగారంలో డబుల్ బెడ్‌రూం పరిశీలనకు వెళ్తున్న స్థానిక బీజేపీ నాయకులను గురువారం ఎస్ఐ రాఘవేందర్ అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు జక్కలి విక్రం, కొనరెడ్డి నర్సింహ, అత్కూరి గిరి, ఉప్పరగోని సంజీవ, జక్కలి రాజు, కిరణ్, జోహర్, వెంకటేష్, ప్రవీణ్, రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: బాట సింగారంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిశీలనకు వెళ్తున్న స్థానిక బీజేపీ నాయకులను గురువారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, సైదులు, శ్రీనివాస్, నర్సింహులు, నరేందర్‌నాయక్, మల్లేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం అందజేత


చౌటుప్పల్ : ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

చౌటుప్పల్ : ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మండల పరిధిలోని జైకేసారం గ్రామానికి చెందిన బోదాసు అనిత కుటుంబానికి 2006–07 బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారం రూ. 26వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండమీది సైదులు, అన్నం రాముడు, ఎడ్ల శ్రీను, బోదాసు అశోక్, గంగదేవి సైదులు ఉన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండల పరిధిలోని పీపల్‌పహాడ్ గ్రామ పంచాయితీ వార్డు సభ్యుడు వరికుప్పల నరేష్‌ను గురువారం బీజేపీ జిల్లా నాయకుడు అర్ర వెంకట్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. అదే విధంగా గ్రామంలో ఇటీవల మృతిచెందిన కత్తుల మైసయ్య కుటుంబాన్ని పరామర్శించి బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అశ్విన్, పరమేష్, అభిలాష్, నర్సింహ, సాయి, మహేష్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన ఉప్పల మారెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. గ్రామ యువత ఆధ్వర్యంలో గురువారం మృతురాలి కుటుంబానికి రూ.52 వేల ఆర్థికసాయంతో పాటు 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓడపల్లి వెంకన్న, రాములు, యాదగిరి, అనిల్, మల్లేష్, దశరథ, గణేష్, నాగన్న, నాగరాజు, మహేందర్ పాల్గొన్నారు.

ఎడతెరిపి లేని ముసురు


బొమ్మలరామారం : ఖాజీపేట్ రోడ్డుపై నేలకొరిగిన చెట్టును తొలగిస్తున్న పోలీసులు

సాక్షి నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా గురువారం ఎడతెరిపి లేకుండా ముసురు పెట్టింది. దీంతో రోడ్లన్నీ బురదమయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చౌటుప్పల్ మండలంలోని చిన్నకొండూరు రోడ్డు జలమయంగా మారింది. అడ్డగూడూరు మండలంలో ధర్మారం , లక్ష్మీదేవికాల్వ, బొడ్డుగూడెం, కోటమర్తి గ్రామాలకు వెళ్లే రోడ్లు గుంతలు ఏర్పడి బురదమయంగా మారాయి. వలిగొండ మండల కేంద్రంలోని మల్లాపెల్లి సమీపంలో వలిగొండ నుంచి వెల్వర్తికి వెళ్లే రోడ్డుపై వర్షపు నీరునిలిచి ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారు. బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి నుంచి ఫక్కీర్ గూడ వరకు, చౌదర్‌పల్లి, మర్యాల, జలాల్‌పూర్, ఖాజీపేట్, యావపూర్ గ్రామాల బీటి రోడ్డు గోతులుగా మారి రోడ్లపై నీరు నిలిచింది. ఖాజీపేట్ గ్రామం సమీపంలో రోడ్డుకు అడ్డంగా చెట్టు నేలకొరిగింది.దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తమ సిబ్బందిని పంపించి రోడ్డు అడ్డంగా పడిపోయిన చెట్టును తొలగించారు. అధ్వాన్నంగా మారిన రోడ్లను మరమ్మత్తులు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


అడ్డగూడూరు: బురదమయంగా మారిన ధర్మారం రోడ్డు


చౌటుప్పల్ : జలమయంగా మారిన చిన్నకొండూరు రోడ్డు